| Non-Profit<br>Tax ID# 36-4528443 | **TASA Vaartha** తాసా వార్త | **April 2009**<br>www.tasatexas,org<br>info@tasatexas.org |
|---|---|---|

## ముందు మాట

**మాధవ్ రావు గోవిందరాజు**

సాన్ అంటోనియో తెలుగు వారందరికీ మా విరోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. మన ఈ తెలుగు నూతన సంవత్సరములో మీ అందరికి సంపూర్ణ ఆయురారోగ్య, ఐశ్వర్య వృద్ధి కలగాలని కోరుకుంటున్నాము. పేరుకి విరోధి అయినా ఈ క్రొత్త సంవత్సరము మన ఆంధ్రరాష్ట్రానికి మరియు భారత దేశానికి శాంతి భద్రతలు తీసుకు వచ్చి దేశము సుభిక్షముగా ఉంచుతుందని ఆశిద్దాము. జీవితములో తీపినే కాదు చేదును కూడా భరించాలని ఉగాది పచ్చడి మనకు చెపుతుంది కాని మహేష్ సెనగల గారు తన కవితలో రాసినట్లు గత సంవత్సరము చివరలో కాస్త చేదు మోతాదు ఎక్కువయింది. మరి ఈ సంవత్సరము ఎలా వుంటుందో? మహేష్ సెనగల, రాజేశ్వర్ రావు, పద్మ గార్లు రాసిన కవితలు రెండవ పుటలో చదవండి. మన తాసా సంక్రాంతి కార్యక్రమ విశేషాలు శ్రీ శేషగిరి రావు గారు చక్కగా తెలుగులో రాసారు. మన దేశములో జరుగనున్న ఎన్నికలు ఉద్దేశములో ఉంచుకుని వెంకటేష్ గారు రాసిన కవిత మీకు నచ్చుతుందని ఆశిస్తున్నాము. ఈ నెల తెలుగు వార్త సంపుటంలో మీరు గమనించ బోయే విశేషమేమంటే చాలామటుకు తెలుగులోనే రాసాము. ఈ సంచిక నుండి ఈ తాసా వార్తకు బాపిరాజు సూరంపూడి గారు సంపాదకులుగా వ్యవరిస్తారు. తెలుగు భాష మన పిల్లలకు నేర్పించాలనే ఉద్దేశముతో మొదలు పెట్టిన మన తెలుగు బడి నుండి మొదటి విద్యార్థికి ఏప్రిల్ 5 నాడుజరుగబోయే ఉగాది ఉత్సవాలులో పట్టా ఇవ్వబోతున్నాము. ఈ పట్టా ఇవ్వటానికి ఆస్టిన్ నుండి ప్రముఖ రచయిత, తెలుగు సాహిత్యాభిలాషి శ్రీ మందపాటి సత్యమ్ గారు వస్తున్నారు. మీరంతా ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదము చేయవలసిందిగా కోరుతున్నాము. ఒక సంస్థ విజయవంతము కావాలంటే సభ్యుల సహకారము, మద్దత కావాలి, అందుకే మాకు మీ సహాయ సహకారాలు ఇవ్వమని, ఉగాది కార్యక్రమానికి వచ్చి మీ తాసా సభ్యత్వానికి చందా కట్టమని మేము హృదయ పూర్వకముగా కోరుతున్నాము. సర్వేజనా సుఖినోభవంతు.

## పాపం వోటరు ఎన్నికల రోజున... జాన్ గ్రీన్లీఫ్ విట్టిఎర్ (1852)
## తెలుగు అనువాదం - వెంకటేష్ అడివి (2009)

గౌరవోత్తములు ఇప్పుడు కేవలం నాకు సమానం
ఎత్తెదిగినా కారు నాకన్నా ఎత్తు
ఈనాడు, ఉసూరుమన్న ఏడాదిమొత్తంలో,
రారాజును నేనైనాను
ఈనాడు సమానమైనారు గొప్పా చిన్నా
అనామకులూ మహానుభావులూను
నా రాజభవనం ఈ ప్రజాభవంతి
ఈ ఎన్నికపత్రాల డబ్బా నా సింహాసనం

ఎవరైతే ఈ ఎన్నికలలో సేవ చేస్తున్నారో
సేవకుల ప్రక్కనే కదా నించున్నారు
ఒకే లాగ శ్రామికుడి పిడికిలి
సుతిమెత్తని దొరసాని హస్తకమలి

ధనవంతుడు నిరుపేదకు సమానం
ఈరోజు బలహీనుడు బలవంతుడైనాడు
పట్టు వస్త్రాలకు లెక్క లేదు
చేత నేసిన ఖాదీ మేలు

ఈ నాడు నిలువనీయి ఆర్భాటం మరి
వగలాడి బూటకం పై నా పౌరుష హక్కు
నేను పెడతాను సామాన్యుడి జ్ఞానం
పండితుడి గర్వాని కెదుట
ఈనాడు సాధారణ పౌరుషత్వం
పరీక్షిస్తుంది భూబంగార బలం
ఈ భూ ప్రపంచం లో సిరి లేదు కొనుటకు
నా కుడి చేతిలో ఉన్న శక్తిని

ఒక సంతాపానికి జరపాలి శాంతి
భారాలని తూచాలి సమానంగా
ఎక్కడైతే మానవత్వం బరువు తక్కువ
కలియుగమున నికృష్టపు దుమ్ము కన్నా
ఎప్పుడైతే నా వోటుకి హక్కు ఉన్నదో
ఒక తప్పుని ఊడ్చి వేసివేయవలెనో
లే! మోచిప్పా చిరిగిన కోటూ
ఒక మనిషి ఒక మనిషి ఐనాడు ఈ రోజు.


**This Newsletter is Sponsored by:**





**Next TASA Program:**
**అన్నమాచార్య 601 వ జన్మదినోత్సవాలు**
**May 10, 2009**



మీ అందరికి తాసా
ఉగాది శుభాకాంక్షలు

**Telugu Badi**
**Spring 2009 Schedule**
April 12, 26
May 10, 17

Location:
Alamo Analytical Laboratories
10526 Gulfdale Street
SAT, TX 78216


TASA sincerely expresses gratitude and thanks to all Life Members, Members, Program Sponsors, Donors, and well-wishers for their continued support for TASA's cultural and non-profit organization activities.

## సానాన్టోనియో తెలుగు సంఘం కార్యవర్గ సభ్యులు



Contact Information for Executive Board Committee


President
Madhavarao Govindaraju
(210)690-3826

Vice President
Murthy Patamalla
(210)497-1333

Secretary
Prasad V. Kintada (KV)
(210)442-9496

Joint Secretary
Bapiraju Surampudi
(210)696-4120

Treasurer
Phani Atluri
(210)497-2573

EC Members
Sreeram Padala
(210)479-1655
Chandrasekar Reddy Meka
(210)273-1982
Panduranga Reddy Kadire
(210)-757-0297
Vaidehi Surya
(210)-497-5142
Usha Avula
(210)-490-8742

Working Group Members
Venkat Kodati
(210)787-3640


### స్వయం కృత నామ ఉగాది

మహేష్ శనగల

యూకేజీలో లేజీ పిల్లాడిలా
లెక్కలు తప్పి చిక్కుల్లో పడిన ఎకానమీ
ఎంత ఉత్తేజ పరిస్తే
అంత నిస్తేజ పడుతుంది
ఎక్కాలు మరిచిన ఎన కాన మీ
ఈ ఉగాది హోరుకి జోరుగా ఊగే వి
గులాబీ రంగు చీటీలూ
తిరుగు ముఖం పట్టిన
వలసవాసుల తెలుపు జండాలు

ఈ ఉగాది పచ్చడిలో ఎప్పుడూ లేనంత చేదు
పంటికి జివ్వున తగిలింది ఎక్కువైన పులుపు మోతాదు
అవును మరి వందేళ్ళ విచ్చల విడి జీవితం తర్వాత
వేడెక్కింది ప్రపంచం చివరికి
వేలం వెర్రి రియలెస్టేటు చేటు వ్యవహారాల వాత
వెగటుగా తగిలింది సగటు ప్రజలందరికి

విరోధి నామ ఉగాదికి మారుతోంది మన విశ్వం ఉనికి
మరో ప్రపంచం ఎదురు చూస్తుంది
ప్రశ్నార్ధమైన తొమ్మిది వందల కోట్ల మానవుల మనుగడకి.
తీపి మాటలు చెప్పి మభ్యపెట్టుకోవడం మాని
ఉద్యమిద్దాం చేదు నిజాలని మనసులో పూని.

కాపీ రైటు 2009

### ఈ ఉగాది

రాజేశ్వరావు టేకుమళ్ళ

ఉగాది యుగానికి ఆది
ప్రభవాది షష్టినామాలతో ప్రతివత్సరానికి అది ఆది
చైత్ర శుద్ధపాడ్యమి ప్రతి సంవత్సరానికి ఆది, ఉగాది
అది వసంతాగమనా సూచనలాకు ఆది
ఉగాది తెలుగు సంవత్సరానికి ఆది
కష్టసుఖాల కలయికను తెలిపే
షడ్రుచుల సమ్మేళన పచ్చడి
పండుగ విందు భోజనానికి ఆది
ఈ శ్రీ విరోధి నామ ఉగాది
కావాలందరికి ఆ
ఆది మద్యాంతరహితుని కృపతో
శుభాగమానాల దారి
ఈ ఉగాది

### ఉగాది

పద్మ దేవగుప్తాపు

వసంతం ఒచ్చెను ఉద్యానవనంలో
వసంతం పలికెను పళ్ళూపూలతో
ఉగాది వచ్చెను వురుకూపరుగులతో
ఉగాది వూరించెను మంచి పచ్చళ్ళతో

వసంతం ఊగెను ఉయ్యాలలలో
ఉగాది కనిపించెను వూరందరిలో
నాన్న తెచ్చెను వేపపూలకొమ్మా
పచ్చడంటూ పిలిచెను మాఅమ్మా

తాత పలికెనూ తీయని పలుకులు
బామ్మ పాడెను చక్కని జావళీలు
అక్క తేచ్చేనందరికి కొత్త బట్టలు
అన్న చెప్పెను మాకు వింత కధలు

చెల్లి చూపించె తన వెండి పట్టాలు
తమ్ముడు పంచె నెన్నో తాయిలాలు
పెద్దలిచ్చిరి ఉగాది ఆశీస్సులు
పిన్నలందుకోనిరి ఆ శుభాకాంక్షలు.




Dance from Sankranthi 2009 Program

Next newsletter will be published in October 2009. Please send newsletter articles to newsletter@tasatexas.org anytime before October.

22వ టెక్సస్ తెలుగు సాహిత్య సదస్సు శనివారం, ఏప్రిల్ 18, 2009 తేదీన, హ్యూస్టన్ నగరంలో నిర్వహించటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. హ్యూస్టన్ నగర ప్రాంతంలోని స్టాఫర్డ్ పట్టణంలో అంజలి సెంటర్లో జరిగే ఈ సదస్సుకి మిమ్మల్నందరినీ రమ్మని మనసారా ఆహ్వానిస్తున్నాం. ఈ సందర్భంలోనే, తెలుగు కథ శత వర్ష సంబరాలు కూడా జరుగుతాయి. ఈ సదస్సు పూర్తి వివరాలు వీలువెంబడి మీకు పంపిస్తాము.

### Community Achievement

Krishna Kolaparthi has won first place in spelling bee contest at his school, Carl Wanke Elementary School and qualified to participate in the 56th Annual Regional Spelling Bee contest sponsored by the San Antonio Express News. TASA congratulates Krishna, Venkata SubbaRao and Savitri Kolaparthi for this accomplishment.

Editor:
Bapiraju Surampudi

## తాసా టెక్సాస్ వారి సంక్రాంతి సంబరాలు

**దేవగుప్తాపు బాబు**

మలుపు తిరిగి ఉత్తరాయణం మొదలిడిన సూర్యుడిలా తాసా మలుపు తిరిగి కొత్త కార్యవర్గ ఆధ్వర్యంలోసంక్రాంతి సంబరాలు ఆడంబరముగా, మూడువందలపైగా, వచ్చిన సభ్యులతో, పిన్నలతో, పెద్దలతో, తాతలతో, అమ్మమ్మ నాయనమ్మలతో కలిసి, అత్యానందముగా విందు భోజనాలతో, శనివారం, జనవరి 24వ తేదిన, HTSA మహాలక్ష్మి హాలులో జరుపుకొన్నారు. శ్రీమతి ఉషా ఆవులగారి ఆధ్వర్యాన చిన్న చిన్నపిల్లలందరికి భోగిపళ్లు, పెద్దవారందరు పోశారు, శ్రీ దేవగుప్తాపు బాబు గారు పిల్లలకి సంక్రాంతి సంబరాల గురించి చెప్పారు.

శ్రీమతి వైదేహి సుర్యగారు బాధ్యతతో తెపించిన బొబ్బట్లు, మదరాసు పవిలియను చేత చేయించిన విందు భోజనము, మరికొన్ని సభ్యుల వంటకాలతో అందరు కడుపు నిండా తిని, రుచులను ప్రశంసించారు.

చి॥ స్వపంతి సూరంపూడి గణేశ స్తుతితో ప్రారంభమయ్యాయి వినోదకర్యక్రమాలు. డా॥ శ్రిధరగారి కావేరి నాట్య యోగ పాఠశాల విద్యార్థులు పుష్పాంజలి నాట్యం చేసారు. చి॥ లలిత లంకా అందరిలోకి చిన్నదైనా, తన నాట్యకళతో, తనతో నాట్యం చేసిన, చి॥ శ్వేతా గోగూ, చి॥ శ్రీవిద్య బట్టార్ మరియు చి॥ మృదుల వెంకటేశ్వరన్ లతో, సమానంగా నృత్యం చేసింది. కరతాళధ్వనులతో ప్రశంసించారు ప్రేక్షకులు. ఐదు వేళ్ళు ఒకరితో ఒకరు దెబ్బలాడుకుంటే, హృదయం తీర్పు చెప్పింది. చిన్నపిల్లలు వేసిన నాటికని, శ్రీమతి రమ ముద్దసానిగారు, అత్యద్భుతంగా,మధుర భాషణలతో, సంగీతంతో, సమకూర్చి ప్రశంసలందుకున్నారు. ఈ కార్యక్రమానికి శ్రీ సురేష్ సంధానకర్తగా వ్యవహరించారు. సంక్రాంతి తెచ్చిన మార్పునుద్దేశించినట్లు, రోజులు మారాయిలో "ఏరువాకా సాగారో" పాటకి నృత్యదర్శకత్వం చేయడమే కాకుండా, శ్రీమతి దీప మోడడుగు, శ్రీమతి దుర్గలతో,కలిసిన శ్రీమతి ఉష గోపి గారు అభినందనీయులు. ఈలలు వేస్తూ ప్రేక్షకులు కూడా తమ నృత్యప్రతాపాలు, కాళ్ళతో తాళాలు వేసారు, చిన్ననాటి సినిమాలను తలుచుకుంటూ.

రెండేళ్ళకి ఎన్నికయిన అధ్యక్షులు శ్రీ మాధవరావు గోవిందరాజుగారు తమ కార్యవర్గాన్ని సభాసదులకి పరిచయం చేసారు. డా॥ అఫ్సరు మహమ్మద్ గారు, ఆస్టిను యూనివర్సిటీలో జరుగుతున్న తెలుగు భాషా విద్యా విభాగము గురించి పరిచయం చేసారు. అక్కడ నుంచి వచ్చిన విద్యార్థులు చి॥ప్రియా కుమార్ ఎలిజబెత్ కపరబోయిన మరియు బ్రయిస్సు రాబిన్సన్, తాము నేర్చుకున్న తేట తెలుగులో, తెలుగెందుకు నేర్చుకోవాలి అన్నసందేహాలని, తీయతీయగా తీర్చేసారు. నానమ్మతో మాట్లాడడానికి ప్రియ, ప్రణయం కోసం బ్రయిస్సు. అమెరికాలో పుట్టిన మన పిల్లలని, మేమే నేర్చుకోగలిగితే మీరూ నేర్చుకోగాలరన్నారు. తాసా తెలుగు బడి విద్యార్థులకి, గురువులకి ఉత్సాహం అంబరం అంటుకొంది. కుందేలు తాబేలు, సంగిత నృత్య నాటకంతో, తెలుగు బడి విద్యార్దుల కళలు, నేర్పించిన గురువుల శక్తి సామర్థ్యాలు అందరికీ తెలిసాయి. వీరికి మనందరి జోహారులు. తెలుగు బడి తాసా ఇచ్చిన కానుక మన సాన్ అంటోనియో ప్రవాసంధ్రులకి. చి॥దీప్తి సూరంపూడి పాడిన మంచి పాట, తరువాత హనుమంతుని రామసేవ మీద చిట్టి నాటిక, పిమ్మట శ్రీ ప్రసాదు తుర్లపాటి గారి సంక్రాంతి ఔన్నత్యం మీద, పంచాంగ గమ్మత్తుల మీద ప్రసంగం సభ్యులను ఆనందింపచేసాయి.

పిల్లలంతా కలిసి చిన్ననాటి సంక్రాంతి స్మృతులని జ్ఞాపకం చేస్తూ డూడూ బసవన్న, హరిదాసు కలిపిన నృత్యరూపకం ప్రదర్శించారు. ఆడపిల్లలు చక్కగా పట్టు లంగాలు, వోనీలతో మగపిల్లలు తెల్లటి కుర్తా ప్యజమాలు వేసుకుని చేసిన ఆ నృత్యం ప్రేక్షకులు చూస్తూ మనోవేగ, వాయువేగాలతో తమ చిన్ననాటి పల్లెల వాతావరణాన్ని, తొంగిచూచోచ్చి, తన్మయుల్లై, చప్పట్లు కొట్టారు. సంకలనము చేసి, నేర్పించిన శ్రీమతి ఉష గోవిందరాజు మరియు శ్రీ సిద్దార్థ గోసాల గార్లకి హృదయ పూర్వకముగా ప్రేక్షకులు చప్పట్లు కొట్టారు. కథక్ నాట్యం నేర్చుకుంటున్న కణిక, స్మృతి, రిషిక తమ కౌశల్యత చూపించారు. తరువాత చి॥ పవన్,  చి॥ వరున్ పటమల్ల, చి॥ హర్షిక, చి॥ స్మీరా బీటు, మూవ్వుసూ, వాటికి తగిన పాట కలియకతో అందరనీ ఒక ఊపు ఊపారు. వీళ్ళకి ఇవ్వన్నీనేర్పించినవారు శ్రీమతి ఛాయ పటమల్ల, శ్రీమతి ఉష ఆవుల. అధ్యక్షులు మాధవరావు గోవిందరాజు గారు మాజీ అద్యక్షులు, శ్రీ వెంకటేష్ అడివి గారిని, తాసా ప్రప్రధమ అధ్యక్షులు, శ్రీ ప్రకాష్ నాంచెర్ల గారిని బహుమతులతో సత్కరించారు.

మాన్డలీన్ శ్రీనివాస్ గారి శిష్యుడు శ్రీ చావలి రవి కాంత్ గారు ఎన్నో కృతులు వాయించి ప్రేక్షకుల మన్ననల నందుకున్న తరువాత చి॥ గ్రిష్మా నృత్యం ప్రేక్షకులు ఆనందించారు. శ్రీ కే.వి. ప్రసాదు గారి కృతజ్ఞాభివందనములతో కార్యక్రమము ముగిసింది. నూతన కార్యవర్గం రూపొందించిన ఈ నాటి ముచ్చట్లని మున్ముందు ఎలాగ మించగలరో అనుకుంటూ అందరూ ఇంటి ముఖం పట్టారు.

TASA thanks following donors for their sponsorship of Sankranthi 09 program.

Raj and Geetha Goud - Participant medals

Vaidehi & Surya Gundlapalli- Catered food and Bobbatlu from Houston

Smt. Sarojini Devi Govindaraju - Telugu calendars

A correction to phone number published in TASA Membership Directory and Souvenir: The correct telephone number of the Hindu Temple of San Antonio is (210) 695-9400. We regret the inconvenience caused.

వేమనగారి నీతి:

కుండ కుంభమన్న కొండ పర్వతమన్న
నుప్పు లవణమన్న నొకటి కాదె
భాషలిట్టే వేరు పరతత్వమొక్కటే
విశ్వదాభిరామ వినుర వేమ....!

# Telugu Association of San Antonio (TASA)

## Welcomes All to Participate in

## Sri Virodhi Nama Samvatsara Ugadi Celebrations

## on April 5, 2009 (Sunday)

### at Mahalakshmi Hall, Hindu Temple of San Antonio

### 18518 Bandera Road (Highway 16 N), San Antonio, TX 78023

### Time: 2.00 – 6.00 PM

**2.30 – 2.45 PM – Presentation by Reddy & Neumann PC, Immigration Lawyers**

Immigration Lawyers from Reddy & Neumann PC (with offices in Houston and Dallas) will make a special presentation on current immigration problems related to H1-B and other immigration related issues ;_**Registration, snacks and coffee are between 2.00 - 3.00 PM**

**THIS PROGAM IS FREE WITH YOUR TASA MEMBERSHIP/ RENEWAL**

**TASA Life Membership: $300.00 TASA Annual membership: $30 per family TASA Individual membership: $15**

**PROGRAM AND DINNER ONLY: $10 per person; $ 5 for Students**

**Free for children below 12 years of age**

***Program Sponsor: Srinivas Reddy Naini***

ALL ARE WELCOME

**TASA**
**P.O.Box:781852**
**San Antonio, TX 78278**